ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలి

- ఆర్డీఓ సూర్యనారాయణ

దరఖాస్తుల అన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

మునగాల, జనవరి 7 : ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని ఆర్డీఓ సూర్యనారాయణ సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం తాసీల్దార్ కార్యాలయంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆపరేటర్లు నిర్వహిస్తున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించి మాట్లాడారు. తప్పులు దొర్లకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఆంజనేయులు, ఇన్‌చార్జి ఎంపీడీఓ విజయలక్ష్మి, ఆర్ఐ రాధారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

హుజూర్‌నగర్, జనవరి 7 : ఈ నెల 11 నుంచి 14 వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపికను ఆదివారం హుజూర్‌నగర్‌లోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బెల్లకొండ రామచందర్‌గౌడ్ ఆధ్వర్యంలో అండర్-20 విభాగంలోని యువతీ యువకుల ఎంపిక నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 150 మంది క్రీడాకారులు సెలెక్షన్స్‌కు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ నిజాముద్దీన్, కబడ్డీ జిల్లా ఉపాధ్యక్షుడు లాల్ మదార్, ఇమామ్, గడ్డం వెంకటేశ్వర్లు, జాతీయ స్థాయి క్రీడాకారుడు దేవరం రవీందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు కస్తాల సునీల్‌కుమార్, రాములు, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదగిరి, మస్తాన్, గోవింద్, అంజిరెడ్డి, చిరంజీవి, అలీ, రఫీ పాల్గొన్నారు.

కోదాడ పండ్ల వ్యాపారుల నూతన కార్యవర్గం

కార్యవర్గ సభ్యులకు నియామక పత్రం అందజేస్తున్న అధ్యక్షుడు షమీఉల్లా

కోదాడటౌన్, జనవరి 7 : కోదాడ పండ్ల వ్యాపారుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పట్టణ మాజీ కౌన్సిలర్ షేక్.షమీ ఉల్లా, గౌరవ అధ్యక్షుడిగా బషీర్, సలహాదారులుగా కొండల్‌రెడ్డి, ఖాజాబాయ్ ఎన్నియ్యారు. కార్యక్రమంలో జిలానీ, ఇస్మాయిల్, సలీమా, ఇమామ్ సాహెబ్, నాగుల్, ఎల్లయ్య, సొందు, నరసింహరావు, శ్రీను, నాగుల్ పాల్గొన్నారు.

ఘనంగా లక్ష తులసి అర్చన

హుజూరనగర్ : అభయాంజనేయస్వామి ఆలయంలో లక్ష తులసి పూజ

హుజూర్‌నగర్, జనవరి 7 : పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా లక్ష తులసి పూజ నిర్వహించారు. ప్రాతఃకాలంలో కృష్ణ, గోదా, రామానుజ అష్టోత్తరాలను అర్చకులు పఠించగా మహిళలు తిరుప్పావైని ఆలపించారు. శ్రీకృష్ణ, గోదాదేవిని పట్టు వస్త్రాలు, పూలమాలతో అలకరించి మండపంలో వేంచేసారు. విష్ణు, రంగనాథ ఆంజనేయ సహస్ర నామాలతో అర్చకులు పూజలు చేశారు. టీటీడీ తిరుప్పావై ప్రచారకులు ముడుంబ దామోదరాచార్యులు పాశురాన్ని కర్ణ శ్రావ్యంగా ప్రవచించారు. కార్యక్రమంలో అర్చకులు చిన్ని కృష్ణమాచార్యులు, చైర్మన్ పాలివెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, గుండా సుశీల, నర్సింగ్ సైదులు, సుమతి, అరుణ, పద్మ, సత్యవతి, త్రివేణి, వెంకట రామారావు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : ధనుర్మాస వేడుకల్లో భాగంగా స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామివారికి విష్ణు సహస్ర నామ పారాయణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ సందర్భంగా అభిషేకాలు, కుంకుమార్చనలు, సప్త హారతులు నిర్వహించారు. కార్యక్రమాల్లో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ, భానూకిరణ్‌శర్మ, వరప్రసాదాచార్యులు, శ్రీనివాసాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గోదాదేవికి పూజలు

మఠంపల్లి : మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాథస్వామికి విశేష పూజలు, పాశురం సమర్పణ, తిరుప్పావై, విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో కోదాడకు చెందిన గోదాదేవి భక్త బృందం, మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయ భక్త బృందం పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో గల రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, కల్మల్‌చెర్వులోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు కొనసాగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు.

వెల్లువెత్తిన ప్రజా పాలన దరఖాస్తులు

- హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 1,15,682 దరఖాస్తులు
- గృహాల కన్నా దరఖాస్తులు ఎక్కువ
- మొదలైన ఆన్‌లైన్ నమోదు
- ఈ 17 లోపు డేటా ఎంట్రీ పూర్తి

నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 15వ వార్డులో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు (ఫైల్)

నేరేడుచర్ల, జనవరి 7 : ఎన్నికల హామీల అమలులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రజా పాలన పేరిట సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. గత నెల 28న మొదలైన దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 6న ముగిసింది. ఆశావాహులు చాలా మంది ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 97,517 గృహాలు ఉండగా 1,15,682 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. నియోజక వర్గంలోని 7 మండలాల్లోని 141 గ్రామ పంచాయతీలు (1,286 వార్డులు), రెండు మున్సిపాలిటీ (43 వార్డులు) ఉన్నాయి. వాటిలో ఏర్పాటు చేసిన క్యాంప్‌ల ద్వారా వివిధ ప్రభుత్వ పథకాల కోసం 1,15,682 మంది దరఖాస్తు చేసుకున్నారు. నియోజక వర్గంలోని 7 మండలాల నుంచి 88,863 మంది దరఖాస్తు చేసుకోగా, నేరేడుచర్ల, హుజూర్‌నగర్ మున్సిపాలిటీల నుంచి 26,819 మంది దరఖాస్తు చేసుకున్నారు. నియోజక వర్గంలో ఉన్న గృహాలకు మించి దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 17వ తేదీ లోపు దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పూర్తి కానున్నది.

మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులు

మండలం	గ్రామ పంచాయతీలు	గృహాలు	వచ్చిన దరఖాస్తులు
నేరేడుచర్ల	17	7488	11,227
హుజూర్‌నగర్ మండలం	11	8948	8,941
పాలకవీడు	22	9039	10,365
మేళ్లచెర్వు	14	13,145	13,060
మఠంపల్లి	29	14,332	14,332
గరిడేపల్లి	32	18,180	19,228
చింతలపాలెం	16	12,002	11,710
మొత్తం	141	82,134	88,863

రెండు మున్సిపాలిటీల్లో వచ్చిన దరఖాస్తులు

మున్సిపాలిటీ	వార్డులు	గృహాలు	దరఖాస్తులు
హుజూర్‌నగర్	28	10,761	22,129
నేరేడుచర్ల	15	4262	4,690
మొత్తం	43	15,023	26,819

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

తిరుమలగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

తిరుమలగిరి, జనవరి 7 : రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని శాసన మండలి సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలగిరిలో జిల్లా స్థాయి టీఎస్‌యూటీఎఫ్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో స్వచ్ఛ కార్మికులను నియమించాలని, కేంద్రం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరారు. పిల్లలు ప్రభుత్వ బడిలోనే చదివే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎన్.సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, ఉపాధ్యక్షుడు రాములు, నాయకులు నాగమణి, స్నేహలత, సైదులు, యాదగిరిరావు, యాకయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, పి.నాగేశ్వర్‌రావు, చల్లగుండ్ల సోమయ్య పాల్గొన్నారు.

నృసింహుడి నిత్య కల్యాణం

కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, జనవరి 7 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వామివారికి నిత్య కల్యాణాన్ని అర్చకులు ఆదివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేసి వేద మంత్రోచ్ఛరణ నడుమ పట్టు వస్త్రాలతో అలంకరించి కల్యాణతంతు జరిపించారు. కార్యక్రమంలో దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

దాబా నిర్వాహకుల మధ్య ఘర్షణ

కోదాడ, జనవరి 7 : పక్కపక్కనే ఉన్న దాబా నిర్వాహకుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటన కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో శనివారం అర్ధరాత్రి జరిగింది. దాబాలో వంట మాస్టర్ కూతురు పుట్టినరోజు వేడుకలకు మరో దాబాలోని వంట మాస్టర్‌ను పిలువగా ఆగ్రహించిన దాబా యజమాని కర్రలతో దాడి చేశాడు. దాంతో ఇరువర్గాలు బీరు సీసాలు, కర్రలతో దాడి చేసుకోవడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స కోసం ప్రభుత్వ దవాఖానకు తరలిచంఆరు. ఓ వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నవీన్

గరిడేపల్లి, జనవరి 7 : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం ఆదుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ అన్నారు. మండలంలోని వెలిదండ గ్రామంలో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు పనులు సక్రమంగా లేని కారణంగా వారికి ఇండ్లు గడవడమే కష్టమైపోయిందన్నారు. కావున ప్రభుత్వం వారికి పని కల్పించి ఆదుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. సమావేశంలో పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

పాలకవీడు, జనవరి 7 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్ ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. అభయహస్తంలో భాగంగా గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించి స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన ఆన్‌లైన్ చేయడంతో పాటు వెంటనే వాటిని అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

బొడ్రాయిబజార్ : కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన పేదలకు అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎల్గూరి గోవింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సీతారాంపురంలో జరిగిన వన్‌టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ కార్డు లేని వారికి తక్షణమే కార్డు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో పట్టణ నాయకులు వి.సాయికుమార్, సుందరయ్య, షేక్ సైదులు, అర్వపల్లి లింగయ్య, జహంగీర్, పుల్లయ్య, శశిరేఖ, నాగరాజు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

అర్వపల్లి, జనవరి 7 : మండలంలోని బొల్లంపల్లి గ్రామ మున్నూరుకాపు స్ఫూర్తి సంఘం క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఆకుల సోమేశ్, తూడి మల్లయ్య, కోనేటి జానకిరామ్, కేసాని అంజయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బ్యాంకుల ప్రైవేటైజేషన్‌కు వ్యతిరేకంగా శ్రీనివాస్ పోరాటం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ప్రభాకర్

నీలా శ్రీనివాస్ దంపతులను సన్మానిస్తున్న సీపీఐ, ట్రేడ్ యూనియన్ నాయకులు

బొడ్రాయిబజార్, జనవరి 7 : నీలా విశ్వనాథం వారుసుడిగా నీలా శ్రీనివాస్ బ్యాంకుల ప్రైవేటైజేషన్‌కు వ్యతిరేకంగా పోరాడినట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బొమ్మగాని ప్రభాకర్ తెలిపారు. సూర్యాపేట ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్‌లో పనిచేస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన క్యాషియర్ నీలా శ్రీనివాస్‌ను సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో ఘనంగా సన్మానించి మాట్లాడారు. విశేషమైన తన సేవలతో ఇంటి పేరుకు బదులుగా బ్యాంకు శ్రీనుగా నీలా శ్రీనివాస్ గుర్తింపు పొందినట్లు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, అనంతుల మల్లీశ్వరి, కేవీఎల్, బొమ్మగాని శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

రైతు బంధు నిధులు విడుదల చేయాలి

- సీపీఐ మండల కార్యదర్శి ప్రభాకర్

నూతనకల్, జనవరి 7 : యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో తక్షణమే రైతు బంధు నిధులను విడుదల చేయాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. పంట పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు వీరన్న, పుల్లారావు, సైదులు. సోమయ్య, రాఘవులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- బీఆర్ఎస్ కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఉపేందర్

హుజూర్‌నగర్‌లో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఉపేందర్

హుజూర్‌నగర్, జనవరి 7 : హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని లేబర్, బీఓసీ కార్డు కలిగిన కార్మికులు పట్టణంలోని టౌన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. ఆదివారం వైద్య శిబిరాన్ని పరిశీలించి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో 150 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు, ఆరోగ్య సమస్యలు ఉన్న కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

సూర్య దేవాలయంలో మహా సౌరహోమం

సూర్య దేవాలయంలో భక్తుల సందడి

అర్వపల్లి, జనవరి 7 : మండలంలోని తిమ్మాపురం అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషా పద్మిని ఛాయా సమేత సూర్యనారాయణ స్వామికి అలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం యజ్ఞశాలలో మహా సౌర హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

కుంకుమార్చన

జాజిరెడ్డిగూడెం యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఏకాదశి సందర్భంగా కుంకుమార్చన, విష్ణు సహస్ర నామ పారాయణం, తులసీ అర్చన, పుష్పార్చన, గోదాదేవికి గాజుల అలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నకిరేకల్ గీతా మందిర భక్త బృందం సంపూర్ణ భగవద్గీత పారాయణం చేసింది. అర్చకులు అర్వపల్లి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

నెల్లూరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు జిల్లా వాసుల మృతి

సీతమ్మ

నేరేడుచర్ల, జనవరి 7 : ఏపీలోని నెల్లూరు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నేరేడుచర్ల పట్టణానికి చెందిన మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన ఆదివారం తెల్లవారుజామున జరిగింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్లకు చెందిన మంత్రిప్రగడ సీతమ్మ (56) భర్త కాలం చేయగా కొడుకు సీతారాంతో కలిసి పట్టణంలోని వెంక్రటామా థియేటర్ సమీపంలో నివాసం ఉంటుంది. నెల్లూరులో నివాసం ఉంటున్న తన కూతురు కీర్తి అల్లుడు సునీల్ సంకాంత్రి పండుగకు రావాలని పిలువడంతో కొడుకుతో కలిసి సీతమ్మ శనివారం రాత్రి తిరుపతి వెళ్తున్న మిర్యాలగూడ డిపోకు చెందిన బస్సును ఎక్కింది. ఆదివారం తెల్లవారుజామున ఉదయం 6 గంటల సమయంలో నెల్లూరు జిల్లా గూడూరు మండలం ముంచెర్ల వద్ద జాతీయ రాహదారిపై మంచు విపరీతంగా కురుస్తుండడంతో రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని గమనించని బస్సు డ్రైవర్ లారీని వెనుక నుంచి కొట్టాడాడు. దాంతో బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా ఆయన వెనుక సీట్‌లో కూర్చున్న సీతమ్మ, సీతారాం తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం సమీపంలోని కావలి ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో సీతమ్మ మృతి చెందింది. సీతారాం పరిస్థితి సైతం విషమంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. మృతిచెందిన డ్రైవర్ దామరచర్ల మండలం తాళ్లవీరప్పగూడేనికి చెందిన పోకల వినోద్‌కుమార్ (28).

చలాన్లపై డిస్కౌంట్‌ను ఉపయోగించుకోవాలి

- ఎస్ఐ నరేశ్

నూతనకల్, జనవరి 7 : వాహనాల చలాన్ల చెల్లింపునకు ప్రభుత్వం ప్రకటించిన భారీ డిస్కౌంట్‌ను వాహనదారులు ఉపయోగించుకోవాలని ఎస్ఐ చలిగంటి నరేశ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఆయా వాహనాలపై 50 నుంచి 90 శాతం వరకు ప్రభుత్వం డిస్కౌంట్ ఇచ్చినట్లు చెప్పారు. అవకాశం ఈ నెల 10 వరకు ఉంటుందని తెలిపారు. సమావేశంలో పోలీస్ సిబ్బంది వెంకట్‌రెడ్డి, విజయ్, లక్ష్మణ్, తిరుపతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

WANTED
★ప్రముఖ సంస్థ హాలియా నందు పని చేయుటకు పారిశుద్ధ్య కార్మికులు మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. హాలియా ప్రాంతం వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. Ph: 7675910480.
NT-319652

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ దర్పల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తుంగతుర్తి : 9182777638

రోడ్లపైనే వాహనాల పార్కింగ్

- తిరుమలగిరిలో ట్రాఫిక్ సమస్య
- ఇబ్బంది పడుతున్న ప్రజలు

తిరుమలగిరి రోడ్డుపై అస్తవ్యస్థంగా నిలిపిన వాహనాలు

తిరుమలగిరి, జనవరి 7 : మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ చౌరస్తా ప్రధాన రహదారుల కేంద్రం. ఇక్కడి నుంచి నిత్యం వేలాది మంది ప్రయాణికులు హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, సూర్యాపేట, జనగామ, యాదాద్రి భువనగిరి ప్రాంతాలకు ప్రయాణం సాగిస్తుంటారు. ఈ క్రమంలో వాహనదారులు రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేస్తుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ సమస్య సాయంత్రం వేళల్లోనూ ప్రతి బుధవారం జరిగే వారాంతపు సంత రోజు మరి ఎక్కువగా ఉంటుంది. పెరుగుతున్న ట్రాఫిక్, అస్తవ్యస్త పార్కింగ్‌తో ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

నిబంధనలు పాటించని వాహనదారులు..

చౌరస్తాలో ద్విచక్ర వాహనదారులతో సహ అన్ని రకాల వాహనాలు రోడ్డుపై ఇష్టానుసారం పార్కింగ్ చేయడం వల్ల వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గడిచిన మూడు నెలల్లో రాంగ్ రూట్‌లో వాహనాలు నడుపడంతో మూడుసార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయి.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి..

చౌరస్తాలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు తెలిపేలా చౌరస్తాలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని పేర్కొంటున్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలి

చౌరస్తాలోని నాలుగు కూడళ్లలో వాహనదారులు అవగాహన లేక రాంగ్ రూట్‌లో రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణం చేస్తున్నారు. దాంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పోలీసులు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి ఎవరి మార్గంలో వారు వెళ్లేవిధంగా చూడాలి. కొందరు యువకులు సాయంత్రం వేళల్లో మద్యం సేవించి అతివేగంతో చౌరస్తాలో బైక్‌లు నడుపుతున్నారు. అలాంటి వారిని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి చర్యలు తీసుకోవాలి.

– జి, శ్రీనివాస్, కోయ్యానాయక్ తండా, తిరుమలగిరి

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

జానకీనగర్ తండాలో ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేస్తున్న రామ జన్మభూమి కమిటీ సభ్యులు

చిలుకూరు, జనవరి 7 : మండలంలోని జానకీనగర్‌తండాలో ఆదివారం రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో గ్రామాలకు పంపిన యాగఫలం అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అక్షింతలతో పాటు రాముడి చిత్రపటం, కుంకుమ భరిణె, కాషాయ జెండాలు ప్రతి ఇంటికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శివాజీనాయక్, మాజీ సర్పంచ్ నెల్లూరి భ్రమ్మచారి, భట్టు చైతన్య, రాగూర్, గౌతం, భరత్, కోటేశ్, శైలజ, నరసమ్మ పాల్గొన్నారు.

9న మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు

తిప్పర్తి, జనవరి 7 : కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఈ నెల 9న మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పఱీక్షలు, క్యాన్సర్‌వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.